# Visit of Secretary (CPV & OIA) to the Kingdom of Morocco (22-25 November 2022)

November 27, 2022

# కింగ్‌డమ్ ఆఫ్ మొరాకోలో సెక్రటరీ (సీపీవీ & ఓఐఏ) పర్యటన (22-25 నవంబర్ 2022)

నవంబర్ 27, 2022

1. సెక్రటరీ (సీపీవీ & ఓఐఏ) డా. ఆసఫ్ సయీద్ 2022 నవంబర్ 22-25 మధ్య కింగ్‌డమ్ ఆఫ్ మొరాకోలో అధికారికంగా పర్యటించారు.

2. ఈ పర్యటన సందర్భంగా, 2022 నవంబర్ 22-23 మధ్య ఫెజ్‌లో జరిగిన 9వ గ్లోబల్ ఫోరం ఆఫ్ ది యూఎన్ అలయన్స్ ఆఫ్ సివిలైజేషన్స్ (యూఎన్ఏవోసీ) కార్యక్రమంలో భారత్ తరఫున సెక్రటరీ (సీపీవీ & ఓఐఏ) హాజరయ్యారు.

3. కింగ్‌డమ్ ఆఫ్ మొరాకో ఎనర్జీ ట్రాన్సిషన్ అండ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి గౌరవనీయ Ms. లైలా బెనాలీతో రబాత్‌లో సెక్రటరీ (సీపీవీ & ఓఐఏ) భేటీ అయ్యారు. ఎరువులు, పునరుత్పాదక ఇంధనం, వాతావరణ మార్పు తదితర రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారం గురించి చర్చించారు.

4. 5వ విడత భారత్-మొరాకో విదేశాంగ కార్యాలయ సంప్రదింపులకు ఆయన కో-చెయిర్‌గా కూడా వ్యవహరించారు. ఇరు దేశాల ప్రయోజనాలు ఇమిడి ఉన్న ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలను ఇందులో విస్తృతంగా చర్చించారు. భారత్, మొరాకో మధ్య ప్రస్తుతం ద్వైపాక్షిక వాణిజ్యం ఆల్ టైమ్ గరిష్ట స్థాయిలో (2021-22లో 3.2 బిలియన్ డాలర్లు) ఉంది. భారత్‌కు చెందిన దాదాపు 40 కంపెనీలు మొరాకోలో వివిధ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఐటీఈసీతో సహా మన సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలతో మొరాకోకు చెందిన అనేక మంది అభ్యర్థులు లబ్ధి పొందుతున్నారు. ఆర్థిక సంబంధాల స్థాయిని, ప్రజల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవాలని ఇరు పక్షాలు తీర్మానించాయి.

5. మొరాకోలోని భారత కమ్యూనిటీ, భారతీయ వ్యాపార దిగ్గజాలు మరియు ఐటీఈసీ పూర్వ విద్యార్థులతో సెక్రటరీ (సీపీవీ & ఓఐఏ) భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక స్నేహపూర్వక సంబంధాలకు మరింత ఊతమిచ్చేందుకు ఈ పర్యటన తోడ్పడింది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 27, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.